**కామెడీ కథ**

# అఆఇఈ

వీర్రాజు స్కూల్నుంచి ఇంటి కొచ్చేసరికి, వీధి వీధంతా ఆ ఇంటి ముందే వుంది. ఆ మాటకొస్తే ఊరు ఊరంతా ఆ ఇంటి ముందే వుందనాలి. ఆ వూరొచ్చిన పొరుగూరు వాళ్ళు కూడా ఉండే ఉంటారు.

కొంపలంటుకుపోతుంటే చోద్యం చూసేవాళ్ళలా, ఆడామగా, పిల్లా పీచూ అంతా అక్కడ గుమికూడిపోయున్నారు.

గాలేస్తే కాదు..కాదు..ఫేనుగాలికే ఎగిరిపోయేట్టుండే వీర్రాజు కాస్తా, సైకిల్ మీంచి వణికిపోతూ దిగాడు. సైకిల్ స్టాండేయడం మానేసి, అలాగే దాన్ని వదిలేసి, "ఏమిటేమిటంటూ" వణుక్కుంటూనే అడిగాడు ఓ ఆసామిని.

వీర్రాజు వదిలేసిన సైకిల్ని క్రింద పడకుండా ఆపిన ఆసామి కాస్తా "రామాయణంలో పిడకలవేటలా నువ్వెవడివయ్యా? ఏమిటేమిటంటూ ముందుకొచ్చేస్తున్నావు? అరగంట నుండీ వాళ్ళను చూస్తూనే వున్నాం గానీ, మాకే అర్థం కావడం లేదూ! తస్సారవ్వా హిచ్‌కాక్ పిక్చర్లా గొప్ప సస్పెన్సు గుంటేనూ?" అన్నాడు సైకిల్ని వీర్రాజు మీదకి గెంటుతూ.

ఆ ఊపునకు క్రింద పడబోయిన వీర్రాజు నిలదొక్కుకొని, సైకిల్‌కి స్టాండేసి, ముందుకు కదలబోయేంతలో "అగండాగండి" అంటూ ఒకడు ఆపేశాడు.

"ఏంటిక్కడ సైకిల్ స్టాండేసారు? అక్కడ సైకిల్ స్టాండొకటి వుందన్నది మీరు చూడ్లేదా? తియ్యండి..తియ్యండి. ఇదుగో టిక్కెట్. ఐదురూపాయలిచ్చి వెళ్ళండి" సైకిల్ టిక్కెట్ కూపన్ ఒకటి చింపి వీర్రాజు చేతిలో పెడుతూ అన్నాడు.

"సైకిల్ స్టాండా? ఇక్కడెందుకు?" ఏనుగు దంతాల స్మగ్లర్ వీరప్పన్ని పోలీసులు అరెస్టు చేశారన్న వార్త విన్నవాడిలా ఉలిక్కిపడ్డాడు వీర్రాజు.

"ఒక్క సైకిల్ స్టాండేమిటి? స్కూటర్ స్టాండు, కార్ల స్టాండులు కూడా ఉంటేనూ! అబ్బా! ఆలస్యం చేయకుండా ఐదురూపాయలిచ్చేసి, సైకిల్ని అక్కడ పెట్టండి..ఊ..హర్రీయప్.."

విషయం అర్థంకాక వీర్రాజు బుర్ర కాస్తా గ్యానుహారన్లా గింగుర్లెత్తింది.

తన ఇంటి ముందు ఇంత జనమెందుకున్నారో?

ఈ జనం వేసుకొచ్చిన వాహనాల పార్కింగ్‌ని, స్టాండ్‌లు క్రింద మార్చేసి వీళ్ళంతా సొమ్ములెందుకు చేసుకుంటున్నారో వీర్రాజు అంతుపట్టక అతని మనసంతా వాయుగుండం పట్టిన సముద్రమయిపోయింది.

"టైమ్‌పాస్..ఆ..టైమ్‌పాస్..బఠాణీలు, బొంబాయి శెనగలు, టైమ్‌పాస్..ఆ..టైమ్‌పాస్..వేరుసెనగ్గుళ్ళు, బెల్లపచ్చులు, టైమ్‌పాస్..ఆ..టైమ్‌పాస్."

ఒకడు చిన్న తోపుడుబండి తోసుకుంటూ అక్కడకొచ్చేడు.

"మాస్టారూ! టైమ్‌పాస్ కోసం బఠాణీలు కావాలా? బొంబాయి సెనగలు కావాలా? వేరుసెనగ్గుళ్ళిమ్మంటారా? బెల్లపచ్చు తీసుకుంటారా? టైమ్ పాస్ సార్! టైమ్‌పాస్.."

వీర్రాజుకిప్పుడు బుర్ర తిరుగుడుతోపాటు, వెర్రి చూపొచ్చేసింది.

తోపుడు బండతను "టైమ్‌పాస్..ఆ..టైమ్‌పాస్" అంటూ అరుస్తూనే ఉన్నాడు.

ఇంతలో "ఆ..చుట్ట..బీడీ..సిగరెట్! ఆ..జర్దా, పాన్ పరాగ్, ఘుట్కా..ఆ..బాబుల్ జర్దా కిమామ్ కిళ్ళీ..ఆ..మీకేం కావాలో జల్దీ బోలియే సాబ్..ఆ..చుట్ట..బీడీ..సిగరెట్! ఆ.." అంటూ చిన్న బల్లలాంటి స్టాండుని, మెడకు తాడేసి తగిలించుకొని వీర్రాజు చుట్టూ కందిరీగలా తిరుగుతూ రొదపెట్టసాగాడొకడు.

"సోడా..షోడా..గోలీసోడా..కూలింగ్ నిమ్మసోడా..కలర్‌షోడా..గోలా చెయ్యిని గోలీషోడా..కడుపు చల్లాగుండే కూలింగ్ లెన్ నిమ్మాషోడా" తొట్టెలో సోడాలతో అక్కడక్కడే తిరగేస్తున్నాడింకొకడు.

"బాబూ! కోడిపలావ్..ఎగ్‌కూర్మా..పీతాపకోడి..వేడివేడి..గరమ్..గరమ్..కోడిపలావ్..మటన్ మంచూరియా, చికెన్ తందూరీ..ఏదీ కావాలా సాబ్? జల్దీ ఆర్డర్..పుడ్డునచ్చక పోతే దుడ్డు వాపస్ బాబూ.."

ఎప్పుడు ఊడిపడ్డాడో ఇరానీ హోటల్ కుర్రాడొకడు చకచకా ముందుకొచ్చి వీర్రాజు ముందు కచేరీ ప్రారంభించాడు.

చొక్కా చింపుకోవాలో, జుట్టు పీక్కోవాలో తెలీని సంధ్యా సమస్యల్లో పడ్డాడు వీర్రాజు.

సరిగ్గా అప్పుడే "ఏమండీ వచ్చారా? రండి..రండి.." అంటూ వీర్రాజు భార్యామణీ, "ఏరా నాయనా? వచ్చేసావా? రా..రా" అంటూ అత్త మాతృమూర్తి వీర్రాజు చెరోరెక్కా పుచ్చుకున్నారు.

"చూసావ్రా వీరూ? మీ ఆవిడేం చేసిందో అదీ..అదీ.."

"చూశారటండీ? మీ అమ్మెం నిర్వాకం వెలగబెట్టిందో?"

ఇద్దరూ ఏదో చెప్పబోతూ అతన్ని గుంజుతున్నారు.

అక్కడ జనానికి అంతకుముందు ఎపిసోడ్ కంటే ప్రస్తుతం జరుగుతున్న ఎపిసోడ్ మరింత ఆకట్టుకుంది.

క్షీరసాగర మథనం చేస్తున్నప్పుడు దేవతలు, రాక్షసులు చెరోవైపు నిలిచి వాసుకితో చుట్టిన పర్వతాన్ని చల్లకామలా వాడినట్లుగా ఆ అత్తాకోడళ్ళిద్దరూ వీర్రాజుని చెరోవైపు గుంజుకోవడం కనిపిస్తోంది.

స్కేలుబద్దని నిలువుగా నిలబెట్టి, ప్రక్క ప్రక్కనే రెండు పెన్సిళ్ళని, క్రిందనో రెండు పెన్సిళ్ళని తగిలించినట్టుండే వీర్రాజు తన రెండు చేతులూ వాళ్ళ చేతుల్లోకి పోయి, తను రెక్కలు తెగిన పక్షిలా అయిపోతానేమోనన్న బెంగతో అల్లల్లాడిపోయాడు.

"అమ్మా! ఆలీ- మీ ఇద్దరూ నా చేతుల్ని గుంజడం ఆపి సంగతేమిటో చెప్పండి ముందు.." గట్టిగా అరిచాడు వీర్రాజు.

అతని అరుపునకు భయపడి కాకపోయినా, మరో రెండు గుంజులు గుంజితే అతని చేతులు కాస్తా తమ చేతుల్లోకి వూడొచ్చేస్తాయనే వాస్తవాన్ని గ్రహించి ఇద్దరూ ఒకేసారి తమ గుంజులాట నిలిపివేశారు.

"అమ్మా! ఏమిటీ మీ ఇద్దరి మధ్యా గొడవ? పైగా ఈ జనమంతా, మూగిపోయి చోద్యం చూడ్డమేమిటీ?" అడిగాడు వీర్రాజు వాళ్ళు వదిలి పెట్టిన తన చేతుల్ని సవ్యంగా ఉన్నాయో లేదోనన్న సందేహంతో జాయింట్ల దగ్గర పరీక్షగా చూసుకుంటూ.

"ఏముందిరా వీరూ? నేనేమో నా గదిలో కూర్చొని 'ఎ'టీవీలో సీరియల్ చూస్తుంటే, మీ ఆవిడకి కుళ్ళుబుద్ధి కదా! దాన్ని కాస్తా బయటపెడుతూ తను చూస్తున్న 'బి'టీవీ సీరియల్ని చూసేదేమో చూస్తూ కూర్చుండలేక సౌండ్ పెంచి, నా సీరియల్‌లో మాటలు నాకర్థం కాకుండా చేసింది. దాంతో నాకు వొళ్ళుమండి నేనూ నా టీవీ సౌండు పెంచాను. అది పెంచింది కనుక, నేనూ పెంచాను. చెల్లయిపోయింది కదా! కానీ నీ పెళ్ళాం వూరుకుందా మళ్ళీ పెంచింది. అదిగో అక్కడ స్టార్టయ్యింది రా గొడవ! నువ్వే చెప్పు ఇందులో నా తప్పువుందా?"

గుడ్ల నీరు కుక్కుకుంటూ పెద్దగా అరిచి, ప్రశ్నించింది వీర్రాజు అమ్మ.

"అమ్మో..అమ్మో..ఎంత నంగనాచి తుంగబు



భ్రమ్మో! నా 'టీ'టీవీలో సీరియల్స్ నాకు వినపడకుండా చెయ్యాలని ముందు సౌండు పెంచింది కాంత, నా మొగుడుకెన్ని చాడీలు చెబుతుందమ్మా చూడు! ఏమండోయ్ ..తప్పంతా మీ అమ్మదే. ముందా ఎత సౌండు పెంచింది కనుకే, నేనూ పెంచాను. కట్నం తెచ్చి మరీ కాపురం చేస్తున్న ఆడదాన్ని, నాకా మాత్రం పౌరుషం గట్రా వుండవనుకున్నారా? ఏమిటి?"

ఒక చేత్తో ముక్కు చీదుతూ, రెండో చేత్తో చెంగు విసుర్తూ అంతెత్తున ఎగిరిపడింది వీర్రాజు ఆవిడగారు.

విషయం అర్థం అయ్యాక, ఎవర్ని తగ్గమనాలో తెలీక, నెత్తిమీద చేతులేసుకొని నిలువునా కూలబడ్డాడు వీర్రాజు.

★ ★ ★

వీర్రాజు ఆ ఇంట్లో ఒక్కడే పుత్రరత్నం.

ఛాయాకాంతం గారికి భర్త గతించాక, వచ్చే పెన్షను డబ్బుల్తో కొడుకుని పెంచి, పోషించి, బాగా చదివించింది కూడా.

అతనికి మాస్టారుద్యోగం రాగానే కొడుక్కి పెళ్ళి చేసి కోడల్ని తెచ్చుకుంది.

ఆ విధంగా ఆ ఇంట్లో అడుగుపెట్టింది సూర్యాదేవి.

పెళ్ళి చూపులప్పుడు సూర్యాదేవిని చూసినంతనే మూర్ఛపోయినంత పనయ్యింది వీర్రాజుకి.

అందంలో అపరంజి బొమ్మేకాదు, బాపూ బొమ్మ కూడా సూర్యాదేవి.

"రూపురేఖల పెళ్ళాం..కాపురానికి తగదు" అంటూ పాతకాలం నాటి చింతకాయ పచ్చడి సామెతనొకటి పట్టుకుని వ్రేలాడబోయింది ఛాయాకాంతం.

వీర్రాజు మాత్రం అందుకు అవకాశం ఇవ్వలేదు.

కట్నం తనకివ్వకపోయినా, తల్లికి తెలీకుండా ఎదురుకట్నం వాళ్ళకే ఇచ్చి, ఆమెనే చేసుకోవాలని తీర్మానించుకున్నాడేమో, తల్లి కాళ్ళావేళ్ళాపడి బ్రతిమలాడుకొని మొత్తానికి సాధించాడు.

వీర్రాజు-సూర్యాదేవిల పెళ్ళయిపోయింది.

కొత్తకాపురానికి అత్తింటికొచ్చింది సూర్యాదేవి.

ఎన్.కె.నాగేశ్వరరావు

ఆమెతోపాటే టీవీసెట్టునూ తెచ్చుకుందేమో, అది కాస్తా పెద్దగదిలో ఠీవిగా తిష్టవేసింది.

అంతవరకూ రేడియో సెట్టు గురించి మాత్రమే తెలిసిన ఛాయాకాంతంని కొత్తకోడలితోపాటు వచ్చిన కొత్తవస్తువు బాగా ఆకర్షించింది.

ఇంట్లో తను పెద్దగా చేసే పనులేమీ లేకపోవడంతో టీవీతో అనుబంధాన్ని బాగా పెంచుకుంది ఆమె.

అత్తగారి ధోరణి కాస్తా కోడలికి కంటగింపు అయ్యింది.

పైగా, తనకిష్టమైన ప్రోగ్రాంలను, సీరియళ్ళని చూడనివ్వకుండా ఆమె ఒకే ఛానల్ ప్రోగ్రాంలకు అంకితమయిపోవడం అస్సలు నచ్చలేదు.

తెగించి సూర్యాదేవి ఛానల్ మార్చినప్పుడల్లా ఇండియా-పాక్ బోర్డర్లా ఆ ఇల్లు మారిపోవడం పరిపాటయ్యింది!

స్కూల్నుంచి ఇంటికొచ్చే వీర్రాజుకు వారంలో నాలుగైదుసార్లు ఇలాంటి సన్నివేశాలే ఎదురవ్వడంతో ముందు సన్యసించడం మంచిదనుకున్నాడుగానీ, ఆవేశం తగ్గాక ఆలోచిస్తే ఈ వయసులో సన్యసించి

'ఏ'బాబాగానో మారినా, అక్కడ 'భక్తురాళ్ళ' ్యామో హంగ్లోపడి, ఆనక అది బయటపడి, జన చేత 'రాళ్ళ' దెబ్బలు తినాల్సొస్తుందని భయపడి నుకు న్నాడు.

అసలు అమ్మని, ఆలిని ఒకే ఇంటిలో ఉ చడం ఎంత నరకమో అతనికర్థం అయ్యిందప్పుడే!

కానీ, తప్పదు!

అమ్మకోసం ఆలిని, ఆలి కోసం అమ్మని ఒ లుకో వడం ఇష్టంలేదు వీర్రాజుకి.

కనిపెంచిన అమ్మ ఒక వైపు, ప్రియమై ఆలి సూర్యాదేవి ఒకవైపు.

శ్రీశ్రీగారి కవిత్వంలోని సంధ్యా సమస్యల్లా ధింపు మొదలయ్యింది అతని అంతరంగంలో.

ఈ రెండు వైపుల్లో వైపు వైపు మొగ్గు చూ ాలని పించింది వీర్రాజుకి.

అయితే ఆ మొగ్గు బయటకు తెలియకు దు.

ఆ ప్రయత్నంలోనే మర్నాటి సాయంత్రాని ల్లా ఆ ఇంట్లో రెండో టీవీ సెట్టు ఠీవిగా జింబోనగర ప్రవేశం చేసినట్లు చేసేసింది.

కొత్తసెట్టుని వాయిదాల పద్ధతి మీద తెచ్చిన వీర్రాజు దాన్ని అమ్మ గదిలో పెట్టించాడు.

రిమోట్ని ఛాయాకాంతం చేతికిచ్చి, ంచెం గొంతు తగ్గించి "దాని డొక్కుటీవీ చూసే ఖర్మ నీకేమి టమ్మా? ఇదిగో కొత్తటీవీ, పైగా దీనికి రిమో సిస్టం కూడా ఉంది. కూర్చున్న చోటునుంచి కదలకుండా నువ్వు టీవీలో ప్రోగ్రాంలు, సీరియళ్ళూ గ్రటా చూడొచ్చు" అన్నాడు.

కొత్తటీవీ తెచ్చి తన గదిలో పెట్టిన దానికంటే కోడలి టీవీని డొక్కు టీవీ అన్నందుకు తెగ సంతోషించింది ఛాయాకాంతం.

"మా బాబు మా బాబే" తెగమెచ్చుకుం వీర్రా జుని.

వెంటనే 'ఏ'టీవీ ఛానెల్లో సీరియల్ చ డ్డంలో పడిపోయిందామె.

అక్కడ్నుంచి బయటపడ్డ వీర్రాజు, హాల్లోని పాత టీవీని తమ బెడ్రూంలోకి మార్చి, ఆలి ప్రక్కకు చేరాడు.

"చూడవేయ్ సూర్యాదేవి! ఇకపై అమ్మతో పేచీలేకుండా ఈ టీవీ నీ సొంతం" అన్నాడు సంబరంగా.

"ఏడ్చినట్టుంది మీ వరస. నా టీవీ నా గదిలో పెట్టి, ఇకపై ఈ టీవీ నీ సొంతం అంటారేమిటి? అయినా మీ అమ్మకు కలర్ టీవీ తెచ్చిచ్చి, 'నీ ముఖానికి బ్లాక్ అండ్ వైట్ టీవీ సరి పోద్దిలే' అని ఎద్దేవా చేస్తున్నారా? దీన్ని తీసుకెళ్ళి ఆ పెద్ద గదిలోనే తగలెట్టి, నా గదిలోకి మీ అమ్మకు తెచ్చిన టీవీలాంటిదే తెచ్చిపెట్టండి. లేదా నా సంగతెల్సుగదా?"

సూర్యాదేవి వీరంగానికి గొంతులో పచ్చి వెల క్కాయ పడ్డట్టుగా గింజుకున్నాడు వీర్రాజు.

పెనం మీంచి ప్లేటులోకి వెళ్దాం అనుకుంటే, అది కాస్తా బెడిసికొట్టి, పెనం మీంచి పొయ్యిలో పడ్డట్టుగా తన పరిస్థితి మారడంతో అతనికేం పాలుపోలేదు.

అనవసరంగా అమ్మకు కొత్త టీవీ తెచ్చిచ్చి, ఆలితో చీవాట్లు తినడం సరే, ఆమె ఇచ్చిన కొత్త ఇండెంటును ఎలా తేవాలన్న సమస్యతో కొట్టుమిట్టాడి, అప్పటిక ప్పుడు బజారుకు పరుగు లంకించుకొని, అదే వాయి దాల పద్ధతిన మరో టీవీని తెచ్చి ఆలి చేతిలో పెట్టి హాయిగా నిట్టూర్చాడు వీర్రాజు.

అదీ కాసేపే!

ఈ తంతంతా గమనించిన ఛాయాకాంతం బయ టకొచ్చి,

"నువ్వింత చవటవవుతావనుకోలేదురా వీరూ!" అంటూ తిట్ల దండకం అందుకోవడంతో చేసేదేమీలేక కుక్కిన పేనయ్యి, గుడ్లనీరు కుక్కుకుంటూ ఓ మూల సెటిలయిపోయాడు వీర్రాజు.

★ ★ ★

జన్మవైర జంతువులకు మల్లే తన ఇంట్లో అమ్మా, ఆలీ కుక్కా, పిల్లిల్లా, పాము, ముంగిసల్లా చీటికీ, మాటికీ మాటల్తో కాట్లాడుకోవడం, ఇంట్లో వస్తువులతో పోట్లాడుకోవడం వీర్రాజు భరించలేకపోతున్నాడు.

ప్రతీ విషయంలో ఇద్దరూ ఒకరికొకరు తీసిపో కుండా, 'ఎవరికంటే నేనేం తక్కువ కాదు' అను కుంటూ దుబారా ఖర్చులకు దిగిపోవడం చేస్తుంటే వీర్రాజు పరిస్థితి చిల్లుపడ్డ సంచిలా తయారయ్యింది.

ఆ ఇంట్లో ఒక్క టీవీ కాస్తా మూడు టీవీలయినట్లే కరెంటు బిల్లు తడిసి మోపెడయ్యింది. కేబుల్ కనెక్షన్ల బిల్లులు సరేసరి.

ఎవరి టీవీ వాళ్ళకున్నప్పుడు ఎవ్వరి పొయ్యి వాళ్ళ కుంటే పోయేదేముంది అనుకోవడంతో ఆ ఇంట్లో రెండు పొయ్యిలు, రెండు గ్యాస్ కనెక్షన్లు ఏర్పడిపో యాయి.

రెండు పచారీ సామాన్ల ఖాతాలు, రెండు కూరగా యల కొట్టు ఖాతాలు, పాలఖాతాలూ, ధోబీ ఖాతాలు ఇలా ప్రతీదానికి రెండు ఖాతాలొచ్చేసి వీర్రాజుకి జీతం ద్వారా వచ్చే జేబులో నగదుకీ, చేత్తో ఖర్చుపెట్టడం ద్వారా చెల్లించే చేతిలో నగదుకీ లంగరు కుదరక కుదే లయిపోతున్నాడు.

★ ★ ★

బళ్లో ఒకటో తరగతి పిల్లలకు అక్షరాలను పరి చయం చేస్తున్నాడు వీర్రాజు. అ, ఆ, ఇ, ఈ ల చార్టుల్ని తీసుకున్నాడు.

"అ..అమ్మ" అన్నాడు వీర్రాజు.

పిల్లలు కోరస్గా "అ..అమ్మ" అన్నారు.

"ఆ..ఆలి" అన్నాడు వీర్రాజు అన్యమనస్కంగా.

"ఆ..ఆలి" అన్నారు పిల్లలు మాస్టార్ని అనుక రిస్తూ

"ఇ..ఇబ్బందులు"

"ఇ..ఇబ్బందులు"

"ఈ..ఈతిబాధలు"

"ఈ..ఈతిబాధలు"

"అమ్మను, ఆలిని ఒకే ఇంట్లో ఉంచితే, ఇబ్బం దులూ ఈతిబాధలు తప్పవు."

మాస్టారి మాటలు అర్థం కాక, పిల్లలు వింతగా చూడసాగారు అతనివైపు.

"..కనుక, 'అ' అంటే అమ్మని, 'ఆ' అంటే ఆలిని, ఈ ఇద్దర్నీ కలిగివున్నవాడికి, 'ఇ' అంటే ఇబ్బందులు, 'ఈ' అంటే ఈతిబాధలు వదలవు. కనుక, పిల్లలూ జాగ్రత్త! తస్మాత్ జాగ్రత్త! అ ఆ ఇ ఈ లపట్ల జాగ్రత్త గుండండి! అ ఆలను దూరంగా ఉంచి, ఇఈలను వదిలించుకోండి."

వీర్రాజు తన ధోరణిలో ఇంకా ఏదో చెప్పుకుపో తూనే ఉన్నాడు.

ఈ తంతు గమనించి, ప్రక్క క్లాసు మాస్టారు గ్లాసుతో నీళ్ళు తెచ్చి ముఖాన కొట్టేవరకూ వీర్రాజు ఈ లోకంలో లేడు.

ఇంట్లో ఛాయకాంతం, సూర్యాదేవిలి ద్దరూ మారేవరకూ అతను ఈ లోకంలోకి రాడు.

మారడం అంటే మనుషులు మారాలి. పేర్లుగానీ మారాయనుకోండి మళ్ళీ కొంపలు అంటుకున్నట్టే! ఎందుకంటే ఛాయకాంతం కాస్తా ఛాయాదేవి అవు తుంది. సూర్యాదేవి కాస్తా సూర్యాకాంతం అవుతుంది. అదన్నమాట సంగతి! ✪

